teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 116 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 8 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## యూపీఐ చెల్లింపుల్లో పెను మార్పు

ఇకపై పిన్ నంబర్ అక్కర్లేదు

యూపీఐ లావాదేవీలకు బయోమెట్రిక్ ఫీచర్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): దేశీయ డిజిటల్ చెల్లింపులకు సంబంధించి యూపీఐ వ్యవస్థలో అతి ముఖ్యమైన మార్పులు జరగనున్నాయి. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నేటి నుంచి

మిగతా 2 లో







## మరోసారి సెక్రటేరియట్‌లో
# డొల్లతనం

- నాసిరకం పైపులతో లీకేజీ
- మంత్రి కొండా సురేఖ పేషీలో విద్యుత్, ఇంటర్నెట్ సేవలు బ్రేక్
- గతంలోనూ భవనం పెచ్చులు ఊడిపోయిన ఘటనలు

తెలంగాణ నూతన సెక్రటేరియట్‌లో మరోసారి డొల్లతనం బయటపడింది. నాసిరకం పైపుల కారణంగా ఇటీవల కురిసిన వర్షానికి పైపుల్లో వర్షం నీరు చేరి లీకేజీ ఏర్పడింది. దీంతో సెక్రటేరియట్‌లోని పలు శాఖలల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది.



## డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వాడితే కఠిన చర్యలు

సీపీ సజ్జనార్ హెచ్చరిక

ఉల్లంఘనుల వాహనాలు సీజ్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు





హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): రోడ్ల పై కొంత మంది వాహనదారులు అత్యంత ప్రమాదకరంగా సెల్ ఫోన్ లో వీడియోలు చూస్తూ, ఫోన్ మాట్లాడుతూ ఇయర్ ఫోన్స్ పెట్టుకుని మాట్లాడుతూ వెళ్తున్నారు. ఇది చట్టపరంగా శిక్షించే నేరం. కాబట్టి ఈ తరహా డ్రైవింగ్

మిగతా 2 లో



## తీన్మార్ మల్లన్న పార్టీ గుర్తింపుపై చర్యలు తీసుకోండి

రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశం

స్థానిక ఎన్నికల్లో పోటీకి తీన్మార్ మల్లన్న సన్నాహాలు

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ గుర్తింపు, ఎన్నికల గుర్తును చట్టప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశించింది. ఇటీవల తీన్మార్ మల్లన్న


మిగతా 2 లో




## పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్యలు వాయిదా

కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో ఊరట

.. వివరాలు 2లో



## సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి


మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

.. వివరాలు 2లో

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో హిందీకే పెద్ద పీట


తెలుగు బోర్డులపై నెటిజన్ల అసహనం

దక్షిణ మధ్య రైల్వే తీరుపై విమర్శలు




02




## ఎస్సీ కుల ధ్రువపత్రంపై పోలీసు నియామక మండలి క్లారిటీ

- కొత్త ఫార్మాట్ లోనే ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని స్పష్టం
- డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల నియామకం విషయంలో ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల నియామకం విషయంలో ఎస్సీ కుల ధ్రువపత్రంపై తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి

మిగతా 2 లో

## ఆర్టీసీ ఛార్జీల పెంపుపై పోరు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 9న ఛలో బస్ భవన్
- పెంచిన బస్సు ఛార్జీలను వ్యతిరేకిస్తూ ఆందోళన
- ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి బస్ భవన్ చేరుకోనున్న నేతలు




02

## సమ్మక్క- సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగో ఆవిష్కరణ




న్యూ ఢిల్లీ, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా

మిగతా 2 లో



02

## మంత్రి పొన్నం వ్యాఖ్యల దుమారం

టీపీసీసీ చీఫ్‌తో దళిత ఎమ్మెల్యేల భేటీ


మంత్రులతో మాట్లాడుతానని మహేశ్ కుమార్ గౌడ్ హామీ

## రేవంత్ పాలన ఫెయిల్యూర్

- 22 నెలల పాలనలో పథకాల్లో కోతలు, ఉద్యోగులకు వాతలు
- ముఖ్యమంత్రిపై హరీశ్ రావు ధ్వజం
- వేతనాలు ఇవ్వకపోవడంపై హరీశ్ రావు ఆగ్రహం
- దీపావళికైనా జీతాలు ఇచ్చి సంబరం కలిగించండి

04





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త సంస్కరణలతో నిర్వహణ

ఈ ఉప ఎన్నికలపై సీఈవో సుదర్శన్‌రెడ్డి సమీక్ష


.. వివరాలు 2లో

# మరోసారి సెక్రటేరియట్‌లో డొల్లతనం



హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ నూతన సెక్రటేరియట్‌లో మరోసారి డొల్లతనం బయటపడింది. నాసిరకం పైపుల కారణంగా ఇటీవల కురిసిన వర్షానికి పైపుల్లో వర్షం నీరు చేరి లీకేజీ ఏర్పడింది. దీంతో సెక్రటేరియట్‌లోని పలు శాఖలల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది. 4వ అంతస్తులోని మంత్రి కొండా సురేఖ పేషీలోని పైపుల్లో వర్షం నీరు నిలిచిన కారణంగా విద్యుత్ వైర్లు, ప్రింటర్లు, ఇంటర్ నెట్ సేవలకు బ్రేక్ పడింది. ఇంటర్నెట్ సేవలు ఆగిపోవడంతో ఫైల్స్ అప్‌లోడ్ ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రంగంలోకి దిగిన సిబ్బంది నిలిచిపోయిన సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1600 కోట్ల రూపాయలు వెచ్చించి పాత సెక్రటెరియట్ భవనాన్ని కూల్చివేసి ప్రస్తుతం ఉన్న నూతన భవనం నిర్మించారు. పైకి అద్దాల మేడల చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్న ఈ భవనంలో తరచూ లోటుపాట్లు కలకలం రేపుతోంది. గతంలో పెచ్చులు ఊడిపోయిన ఘటనలు జరిగాయి.

## ఎస్సీ కుల ధ్రువపత్రంపై పోలీసు నియామక మండలి క్లారిటీ



మొదటి పేజీ తరువాయి

క్లారిటీ ఇచ్చింది. 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 17న జారీ చేసిన నోటిఫికేషన్‌కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులు ఈరోజు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో టీఎస్ఎల్‌పీఆర్బీ చైర్మన్, ఐపీఎస్ వి.వి శ్రీనివాస రావు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకునే షెడ్యూల్ కులాలకు చెందిన అభ్యర్థులు కొత్త ఫార్మాట్ లోనే కుల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం కొత్తగా నిర్దేశించిన ఫార్మాట్ లోనే ఎస్సీ కుల ధ్రువపత్రాలను తహసీల్దార్ లేదా మీ సేవా కేంద్రాల నుంచి తీసుకోవాలని సూచించారు.

**ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు సూచన:**

కొత్త ఫార్మాట్‌లో సామాజిక వర్గం ఉప వర్గం (గ్రూప్-1/గ్రూప్2/, గ్రూప్-3) స్పష్టంగా పేర్కొంటూ కొత్తగా నిర్దేశించిన ఫార్మాట్ లోనే ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ ఇప్పటికే అన్ని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమయంలో కొత్త ఫార్మాట్‌లో కుల ధ్రువీకరణ పత్రం లేకపోతే పాత ధ్రువీకరణ పత్రాన్ని అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. కానీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో మాత్రం కొత్త ఫార్మాట్‌లో ధ్రువీకరణ పత్రం ఉండాలని స్పష్టం చేశారు. ఒక వేళ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో కొత్త ఫార్మాట్ ధ్రువీకరణ పత్రం లేకపోతే అలాంటి అభ్యర్థులను ఎస్సీ కేటగిరీగా పరిగణించబోమని స్పష్టం చేశారు.

## ఆర్టీసీ ఛార్జీల పెంపుపై పోరు

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): పెంచిన టీజీఎస్ఆర్టీసీ బస్సుల ఛార్జీలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 9వ తేదీన "ఛలో బస్ భవన్" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ ప్రధాన నేతలు స్వయంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి బస్ భవన్ చేరుకోనున్నారు. నందినగర్ నుండి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మెహదీపట్నం నుండి హరీశ్‌రావు, మహేశ్వరం నుండి సబితా ఇంద్రారెడ్డి, సికింద్రాబాద్ నుండి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిలకలగూడ నుండి పద్మారావు గౌడ్, దిల్‌సుఖ్‌నగర్ నుండి సుధీర్ రెడ్డి, ఉప్పల్ నుండి లక్ష్మారెడ్డి, ముషీరాబాద్ నుండి ముఠా గోపాల్, మల్కాజిగిరి నుండి మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నుండి వివేకానంద్ గౌడ్, కూకట్‌పల్లి నుండి కృష్ణారావు బస్ భవన్ వైపు ప్రయాణించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాకు వివరాలు వెల్లడంచారు. సిటీ బస్సుల్లో బస్ భవన్ చేరుకుని, పెంచిన టికెట్ ధరలను తగ్గించాలని ఆర్టీసీ ఎండీకి ప్రతిపాదన అందజేస్తాము అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరు కానున్నట్లు తెలుస్తోంది.

## సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 2027 నాటికి తుమ్మిడిహట్టి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం అని నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంపై అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. మంగళవారం ఆయన అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్న తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్, కాళేశ్వరం పథకం కింద ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీలు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో ఉన్నాయని చెప్పారు.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై ఇంజనీరింగ్ బృందాలు రెండు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నాయని వెల్లడించారు. ఒక మార్గంలో మైలారం నుంచి 71.5 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 14 కిలోమీటర్ల టన్నెల్ ద్వారా సుందిళ్లకు నీరు తీసుకెళ్తుందని, మరొక మార్గంలో ఎల్లంపల్లి ద్వారా పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు మార్గాలపై ఖర్చు, భౌగోళిక అనుకూలత, సాంకేతిక సామర్థ్యాల పరంగా నివేదికను అక్టోబర్ 22 లోపు సమర్పించాలని ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పక్షం ప్రగతి సమీక్ష జరుగుతోంది. టన్నెల్ పనుల్లో ఇంజనీర్లు నిర్ణయించిన ప్రమాణాలు తప్పక పాటించాలి అని ఆయన పేర్కొన్నారు.

మాన్సూన్ తర్వాత పనులు వేగవంతం చేస్తామని, ఎన్‌జీఆర్ఐ ద్వారా హెలికాప్టర్ ఆధారిత మాగ్నటిక్ సర్వే నిర్వహించేందుకు డీజీసీఏ అనుమతులు త్వరలో వస్తాయని అన్నారు. కాళేశ్వరం పథకం కింద ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీల పునరుద్ధరణ పనులు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం జరుగుతున్నాయని ఉత్తమ్ తెలిపారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో హిందీకే పెద్ద పీట

సికింద్రాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో హిందీ బోర్డులతో పాటు తెలుగు బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక భాష తెలుగు కంటే హిందీకి ప్రాధాన్యత ఇస్తున్నారని దక్షిణ మధ్య రైల్వే తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టేషన్‌లో తెలుగులో కూడా బోర్డులు స్పష్టంగా ఉండాలని, స్థానిక భాషకు గౌరవం ఇవ్వాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. 'సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో %=ఖఅశ్రీూఅవ% ఆప్ ఎలా వాడాలో హిందీలో బోర్డులు పెడుతున్నారు. తెలుగులో బోర్డులు పెట్టడానికి తగిన చర్యలు తీసుకొనగలరు' అని తాజాగా ఎక్స్ వేదికగా విజయ్ అనే యూజర్ దక్షిణ మధ్య రైల్వేకు ఫోటో షేర్ చేస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్‌లు ఎక్స్ వేదికగా స్పందించారు. మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలే పట్టించుకోవని, ఇక హిందీ రుద్దుడు ప్రభుత్వ సంస్థలు ఎందుకు పట్టించుకుంటాయని ఓ నెటిజన్ కామెంట్ చేశారు. తెలుగు రాష్ట్రాల వరకు తిరిగే రైళ్లలో కూడా హిందీ రాస్తారు, కానీ మన భాషను ఉత్తరాన రాయరు, దీనిని ఒప్పుకుంటే రేపు ప్రతీ చోటా దేశం అన్న పేరుతో హిందీ ఇరికించి తెలుగుని చంపేస్తారని ఓ నెటిజన్ తన అభిప్రాయం తెలిపారు. ఇలా చేసి, హిందీ వాడుక పెంచి అందరి మనసులో హిందీ కచ్చితంగా రావాలి అని నాటి, రేపటి రోజు ఈ సొంత నేల భాష అయిన తెలుగును పక్కన పెడతారు. ఏమీ లేకుండానే మనోళ్లు తెలుగుని పట్టించుకోరు ఇంకా ఇలా చేస్తే భాషకి ఇంత కూడా విలువ లేకుండా పోతుంది. ఏ నేల భాష ఆ నేల పై వాడండి అంటూ తెలుగువారు అనే యూజర్ దక్షిణ మధ్య రైల్వేకు సూచించారు.




## డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వాడితే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి



చేసే వాహనదారుల పై చట్టపరంగా కఠినంగా ఉంటామని సీపీ సజ్జనార్ మంగళవారం హెచ్చరించారు. ఇలాంటి నేరపూరితమైన డ్రైవింగ్ ను ఆటో, క్యాబ్ డ్రైవర్ లతో పాటు ద్విచక్ర వాహనదారులు ఉంటున్నారని గుర్తించామని సీపీ తెలిపారు. వీడియోలు చూసుకుంటూ డ్రైవింగ్ చేయడం వల్ల మైండ్ డైవర్షన్ కు గురై యాక్సిడెంట్స్ జరుగుతాయని సీపీ వెల్లడించారు. ఈ డ్రైవింగ్ ను డేంజరస్ డ్రైవింగ్ కింద పరిగణించి రోడ్డుపై ఇతర వాహనదారులకు ప్రమాదాన్ని నివారించేందుకు ఈ ఉల్లంఘణలను చేస్తున్న వారి వాహనాదారుల వాహనాలను స్వాధీనం చేసుకుని కోర్టులో ఛార్జ్ షీట్ ను దాఖలు చేస్తున్నామని హైదరాబాద్ ట్రాఫిక్ వర్గాలు చెబుతున్నాయి. కోర్టు తీర్పు అనంతరం వాహనాలను ఇచ్చేస్తున్నామని అధికారులు చెప్పుతున్నారు. ఇలాంటి చట్టపరమైన చర్యలతో ప్రతివాహన దారుడికి రోడ్డు పై సురక్షితమైన మార్గం ఏర్పడుతుందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్యలు వాయిదా



హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త సంస్కరణలతో నిర్వహణ

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్‌రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ (ఎంఐఎం) తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి అమలు, ప్రవర్తనా నియమావళి పాటింపు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఉప ఎన్నికలు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ప్రవేశపెట్టిన కొత్త ఎన్నికల సంస్కరణలతో నిర్వహించబడనున్నట్లు వెల్లడించారు. ఈ సంస్కరణలు మొదట బీహార్ ఉప ఎన్నికల్లో అమలుకావడం జరిగి, ఆపై దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి రానున్నాయని ఆయన తెలిపారు.కొత్త మార్పుల వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేశారు. ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల సహకారం అవసరమని ఆయన సూచించారు.

## తీన్మార్ మల్లన్న పార్టీ గుర్తింపుపై చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కల్పిస్తూ తమ రాజకీయ పార్టీ గుర్తింపు, ఎన్నికల గుర్తు కేటాయించాలని తీన్మార్ మల్లన్న హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై మంగళవారం విచారణ జరిపిన హైకోర్టు పిటిషనర్ అభ్యర్థనను చట్టప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. కాగా బీసీలే ఎజెండాగా తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రత్నాలు చేస్తున్నారు.

## సమ్మక్క- సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగో ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ "జ్ఞానం పరమం ధ్యాయం" అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ- ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని ధర్మేంద్ర ప్రదాన్ చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషలను మెరుగు పరచవచ్చని వెల్లడించారు. తెలంగాణలోని %టూజుఖ% ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష.. విద్యా సమానత్వం, గిరిజన సాధికారత, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నెరవేర్పు పట్ల అచంచలమైన నిబద్ధతను చూపిస్తుందని ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు సామాజిక అవసరాలను తీర్చడానికి ఆవిష్కరణ కేంద్రాలుగా ఉండాలన్నారు. త్వరలో సమ్మక్క సారక్క యూనివర్సిటీని సందర్శించి..కొత్త క్యాంపస్ కి శంకుస్థాపన చేస్తానని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.



**లోగో యొక్క వివరాలు**

సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో మధ్యలో సమ్మక్క సారక్కల పసుపు బొమ్మలను ఏర్పాటుచేశారు. సమ్మక్క, సారక్క దేవతల కుంకుమను సూచించేలా మధ్యలో ఎర్రటి సూర్యుడి బొమ్మతో లోగోను రూపొందించారు. ప్రశాంతమైన ఆధ్యాత్మిక కోణాన్ని జోడించే పీఠాలపై ఉన్న దైవిక ద్వయం.. చిహ్నాలను ఏర్పాటుచేశారు. గిరిజన దుస్తులు, సౌందర్యానికి అంతర్భాగంగా నెమలి ఈకలు ఏర్పాటుచేశారు. సాంస్కృతిక గౌరవం, ధైర్యం, సంప్రదాయాన్ని సూచించే రెండు కోణాల జంతువుల కొమ్ములతో కూడిన కిరీటాన్ని ఏర్పాటుచేశారు. ఈ లోగో గిరిజన సంస్కృతికి అద్దం పడుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరించారు. సమ్మక్క సారక్క యూనివర్సిటీ గిరిజన సంస్కృత వారసత్వాన్ని అందించడంతోపాటు.. జ్ఞానానికి కేంద్రంగా.. విద్యా నైపుణ్యానికి ఒక దీపస్తంభంగా మారుతుందని పేర్కొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి**




ములుగు జిల్లా, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా అధికారులకు నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, ట్రైనర్ హమీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



ములుగు, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిర్ణయించనున్న జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, కెసిఆర్ కేటీఆర్ కి బహుమతిగా ఇవ్వాలని కోరడం జరిగింది.

# ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయడం జరుగుతుంది

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు చేయు ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించు అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి జడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షించడానికి రేట్ చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం, ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు మరియు ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థులు ఖర్చులో జమచేయబడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు మరియు పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటి.సి నైపుణ్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం, వాజేడు మండలాలలోని, ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ, ఎ.టి.సి (ఏటీసీ) కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడి, శిక్షణా కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు, ఏటీసీ పనుల స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఏటీసీ కోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, కంప్లీట్ కావలసిన పెండింగ్ పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా విధానాలను నవీకరించాలని అధికారులను ఇన్‌స్ట్రక్టర్లను సూచించారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సందర్శనతో సంస్థలలో సిబ్బంది విద్యార్థుల్లో ఉత్తేజం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రిన్సిపాల్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, వాజేడు ప్రిన్సిపాల్ శేఖర్, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కీటకజనిత వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలి



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): కీటకజనిత వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి శుక్రవారం డ్రై డే ప్రజలకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన ఆశ డే కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి స్థానిక మున్సిపల్ సిబ్బంధితో పూడ్చివేయాలని అన్నారు. జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రోజు రోజుకు ఆడ పిల్లల నిష్పత్తి చాలా తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ సమాజంలో స్త్రీ – పురుషులు ఇరువురు సమానమే అని స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని అందుకే ఈనాడు అన్ని రంగాలలో స్త్రీలు, పురుషులతో పోటీ పడుతున్నారని అయినా మన సమాజంలో ఆడ శిశువులపట్ల అనాదరణ ఇంకా తగ్గలేదని పుట్టబోయేది ఆడ శిశువని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని అన్నారు. గర్భస్థ శిశువు ఆడపిల్ల అని తెలియగానే అపోహతో భ్రూణ్ణ హత్యలు చేస్తూ తమకే కాక సమాజానికి కూడా ద్రోహం చేస్తున్నారని, పుట్టే శిశువు ఆడ అయినా మగ అయినా అందుకు కారణం తండ్రి జన్యువులే కారణమని వైద్య పరంగా ఇది నిరూపితమైనప్పటికి, స్త్రీ శిశు జననానికి తల్లిని బాధ్యురాలని చేసి గర్భధారణ జరిగినప్పటి నుండి ప్రసూతి సమయం వరకు స్త్రీని శారీరకంగా, మానసికంగా ఎంతో హింసిస్తుంటారని. ఈ మానసిక / శారీరక వత్తిడివల్ల గర్భ విచ్చిత్తి జరిగి తల్లి మరణించే అవకాశము కూడా ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య శాక సిబ్బంది ముఖ్యంగా ఇంతకు ముందే ఆడ పిల్లలు వుండి మళ్ళీ గర్భం దాల్చిన వారిపైన నిఘా వుంచాలని, ఒకవేళ ఎవరైనా గర్భ విచ్చితికి పాల్పడినట్లైతే ఉన్నతాధికారులకు తెలియచేయాలని అటువంటి వారిని ప్రోత్సహించిన వారిపై కూడా 'గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేద) చట్టం, 1994 ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా నోడల్ ఆఫీసర్ శ్రీమతి సక్కుబాయి, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి. రాజు, ఎంపిహెచ్ఈఓ తోట శ్రీనివాస్, సూపర్వైసర్ పుష్పలీల, పిడిఎంఓ లు, ఎంఎల్‌హెచ్‌పి లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



మామునూరు, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ గారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో పౌర్ణమినాడు జరుపుకుంటాము. మహర్షి వాల్మీకి జయంతిని సాహిత్యానికి ఆయన చేసిన కృషిని మరియు ధర్మంపై ఆయన యొక్క బోధనలను గౌరవించడానికి జరుపుకుంటాము. ఆదికవి, మొదటి కవి అని కూడా పిలవబడే మహర్షి వాల్మీకి ప్రచీన భారతదేశంలోని రెండు ప్రధాన సంస్కృత ఇతిహాసాల్లో ఒకటైనా రామాయణాన్ని రచించాడు. మహర్షి వాల్మీకి తన జీవితాంతం ఆధ్యాత్మిక సాధన కోసం తనను తాను అంకితం చేసుకున్నాడు. వాల్మీకి రచించిన రామాయణంలో దసరా పండుగగా జరుపుకునే శ్రీరాముడు రావణుడిని చంపడం మరియు దీపావళిగా పండుగగా జరుపుకునే శ్రీరాముడు వనవాసం నుండి తిరిగి రావడం వరకు రామాయణంలో ఇతని ప్రస్తావన ఉంది.వాల్మీకి మహర్షి ఒక దోపిడిదారుడి నుండి గౌరవనీయమైన రిషిగా పరిపక్వత చెందాడు ఈయన ఋషి నారదుడిని కలిసిన తర్వాత లోతైన ఆధ్యాత్మిక పరివర్తనకు గురై ప్రముఖ కవి మరియు రామాయణ రచయితగా మారాడు. ఇంతటి సుగుణాలను కలిగి ఉన్నటువంటి వాల్మీకి మహర్షిని నిరంతరం స్మరిస్తూ అతని యొక్క బోధనలు నిత్యం పాటిస్తూ, ధర్మాన్ని ఆచరిస్తూ ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ పి. శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజు, విజయ్, కార్తీక్, రవి, రాజ్ కుమార్ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ సిబ్బంది, మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ నాయకులు


మొగుళ్ళపల్లి, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): మొగుళ్ళపల్లి మండలం, మెట్టుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పిరెడ్డి జయపాల్, రాపర్తి అంజయ్య, తిప్పిరెడ్డి విక్రమ్ గారితో కలిసి దాదాపు 20 మంది కార్యకర్తలు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గండ్ర జ్యోతి, ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాలా సంతోషకరమని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కార్యకర్తలకు సూచించారు.



# కూచిపూడి నర్తకి పంజాల హాసినికి 'వింద్రాణి' అవార్డు

**ఈ నెల 19న చెన్నైలో పురస్కారం ప్రధానం**

**అభినందించిన తల్లిదండ్రులు, గురువు, ప్రముఖులు**






హనుమకొండ, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): హనుమకొండ గోపాలపూర్ కి చెందిన కూచిపూడి, నాట్యచారిని కుమారి పంజాల హాసిని , లాస్య డాన్స్ ప్రై లి.. చెన్నైలో నిర్వహించే జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య కళాకారుల పోటీలో వింద్రాణి అవార్డు ఎంపిక అయినట్లు ఆ సంస్థ నుండి ఆహ్వానం అందుకోంది. ఈ కార్యక్రమంలో దేశ నలుముల నుండి అత్యంత అత్భుత ప్రతిభ కనపరిచిన పలువురికి ఈ నెల 19 న వింద్రాణి అకార్డును ఏగ్మోర్ చెన్నైలో ప్రధానం చేయ్యనున్నారని తెలిపారు. వరంగల్ నగరానికి చెందిన ఎన్సీఎన్ కళాక్షేత్రం నాట్య గురువు కోంతం వెంకటేశ్వర్లు వద్ద నాట్యంలో శిక్షణ తీసుకుంటున్న పంజాల హాసినిని తల్లిదండ్రులు పలువురు ప్రముఖంలు మరియు నాట్య గురువు కోంతం వెంకటేశ్వర్లు తోటి విద్యర్థులు అభినందించారు. వీరితో పాటు రామప్ప ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్స్ ఐలీ వంశీ కృష్ణ, గూడెపు శివాజీ, తాబేటి సతీష్ అభినందించారు.

# ప్రజలపై, రైతులపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి పోతే తెలుస్తుంది ప్రజల స్పందన**

**అధికార పార్టీకి స్థానిక ఎన్నికలు పెట్టే చిత్తశుద్ధి లేదు**

**కాంగ్రెస్ బాకీ కార్డుతో కాంగ్రెస్ పునాదులు కదులుతున్నాయి**

**ప్రభుత్వం ప్రతివిమర్శలు చేయడం కాదు ఆత్మ పరిశీలన చేసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర**




భూపాలపల్లి, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేటికి రోజులు లెక్కపెట్టి చూస్తే దాదాపుగా 660 రోజులు అయ్యింది. ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయింది ఒక్కసారి వాళ్ళు ఇచ్చిన హామీలను గుర్తు చేద్దామని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను కలిసి కాంగ్రెస్ బాకీ కార్డు ఇస్తూ వివరిస్తూ వారిని చైతన్య పరిచే దిశలో మేము పని చేస్తుంటే వాళ్ళ పునాదులు కదులుతాయనే భయంతో ఈ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నకు ప్రశ్న సమాధానం ఇస్తూ ఏదో దోఖా కార్డుల పేరుతో కొత్త రాజకీయం మొదలు పెట్టారు. మేము ఏమైనా లేనివి ఇవ్వమని చెప్పుతున్నామా మీరు 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలను అమలు చేయాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మంచి చేసిందా, చేడు చేసిందా అనేది వాస్తవం తెలుసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు సెక్యూరిటీ లేకుండా ప్రజలలోకి రావాలి.

రాబోయే 38 నెలలు వీళ్ళు అధికారంలో ఉంటారు కావచ్చు. ఈ 38 నెలలు వీళ్ళ నీడలాగ వెంటాడుతూనే ఉంటాం. పదేండ్లలో దోఖా చేస్తే తెలంగాణ రాష్ట్రం యొక్క ముఖ చిత్రం ఈ విదంగా ఉండదు. భూపాలపల్లి చిన్న కుగ్రామం నేడు జిల్లా స్థాయికి వచ్చింది. మారుమూల జిల్లా అయిన ఇక్కడ మెడికల్ కాలేజ్ వచ్చింది, ఇంటింటికి నీళ్లు వచ్చిన్నాయి, పెన్షన్స్ వచ్చినాయి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగినయి. కేసీఆర్ మాట చెప్పి ఎన్ని రోజులు నడుపుతారు ఈ ప్రభుత్వాన్ని.


కనీసం యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం, చేతకాని ముఖ్యమంత్రి అని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు పెట్టాలంటే బయపడుతున్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదాలో మాకు ప్రశ్నించే హక్కు ఉంది దానికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది అని గుర్తు చేశారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అమలు అవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, ఏటిసి ప్రిన్సిపల్ ఎన్. బాబు ఏటిసి ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



రేగొండ అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఎలా మోసం చేసిందో ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తిరిగి అందచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటు అడగటానికి కాంగ్రెస్ నాయకులు వచ్చినప్పుడు గట్టిగ నిలదీయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు, ఇంగే మహేందర్ జి మరియు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలం కేంద్రంలో జన సురక్ష, ఆర్థిక అక్షరాస్యతపై కార్యక్రమం

**విడ్స్ ఆధ్వర్యంలో అవగాహన**




శాయంపేట, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలం కేంద్రంలో జన సురక్ష, మరియు ఆర్థిక అక్షరాస్యత, కార్యక్రమాన్ని వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమానికి మారపల్లి క్రాంతి కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా శాయంపేట, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ అనంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా అవసరము అని ప్రతి ఒక్కరూ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని అదేవిధంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన అటల్ పెన్షన్ యోజన పథకాల పైన అవగాహన కల్పించి అదేవిధంగా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కంప్లైంట్ చేయవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మారపల్లి విజయ్ కుమార్. మారపల్లి రాజు సుధాకర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి గవాయ్ పై దాడిని ఖండిస్తూ డివైఎఫ్ఐ నిరసన



హనుమకొండ, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడిని నిరసిస్తూ డివైఎఫ్ఐ నాయకులు కుమార్ పల్లిలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనధర్మోన్మాదం తలకెక్కించుకున్న న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసిరి దాడికి యత్నించిన అత్యంత ఆందోళనకర ఘటన అని ప్రస్తుతం దేశంలో నెలకొన్న దుస్థితిని తెలుపుతుందని, దీనిని ప్రజలు, ప్రజాతంత్ర, లౌకిక వాదులు తీవ్రంగా ఖండించాలని, మోడీ ప్రభుత్వం వచ్చాక రాజ్యాంగ వ్యవస్థల ధ్వంసం చేస్తూ, సైద్ధాంతికంగా ఒక పథకం ప్రకారం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారనీ,న్యాయ వ్యవస్థను సైతం వదిలి పెట్టలేదనీ,జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానం. సనాతన ధర్మాన్ని మోడీ ప్రభుత్వం భుజానికెత్తుకొని ప్రచారం చేస్తున్న తరుణంలో, జస్టిస్ గవాయ్ పై దాడుల వంటివే సనాతన ధర్మమా? బిజెపి సమాధానం చెప్పాలని, వెంటనే దాడి చేసిన దుండగుడి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జి,నాగరాజు,జి. అఖిల్, కే. మహేందర్, కె.గణేష్ పాల్గొన్నారు.

రేవంత్ పాలన ఫెయిల్యూర్

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 22 నెలల పాలనలో పథకాల్లో కోతలు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించకుండా వాతలు, మాటల్లో ఫేకుడు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన వైఫల్యం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు శాపంగా మారిందని ధ్వజమెత్తారు. నెలల తరబడి తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ), బస్తీ దవాఖానాల వైద్య సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం పట్ల హరీశ్ రావు ఆగ్రహం చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అనడానికి వేతనాలు అందక టీవీవీపీ, బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది పడుతున్న నరకయాతనే నిదర్శనం అని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరించింది లేదు, అమలు చేసింది లేదన్నారు.

దీపావళికైనా సంబరాన్ని ఇవ్వు?:

తెలంగాణ వైద్య విధాన పరిషత్ రెగ్యులర్ ఉద్యోగులకు ప్రతి నెలా రెండు, మూడు వారాలు దాటినా జీతాలు రాని పరిస్థితి ఉందని ఇక కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకైతే నెలల తరబడి జీతాలు అందని దుస్థితి నెలకొందని విమర్శించారు. బస్తీ దవాఖాన వైద్య సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ పెట్టి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చుక్కలు చూపిస్తోందన్నారు. వైద్యులకు, ఇతర సిబ్బందికి బతుకమ్మ, దసరా పండుగ సంబురం లేకుండా చేసి, వారిని మానసిక క్షోభకు గురి చేయడం తగునా? అని ప్రశ్నించరు. వేతనాలు ఇవ్వాలని ఎన్నిసార్లు అధికారులకు వినతులు ఇచ్చినా పట్టించుకోకపోవడం దుర్మార్గం అని అత్యవసర సేవలు అందించే వైద్య సిబ్బందికే జీతాలు ఇవ్వకుంటే, ఇక ఇతర శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల పరిస్థితి ఏమిటి? అని నిలదీశారు. జీతాలు ఇవ్వకుండా 13వేల మంది వైద్య సిబ్బందికి దసరా పండుగ దూరం చేశారని కనీసం ఇప్పుడైనా జీతాలు ఇచ్చి వారికి దీపావళి సంబురాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

# కొమురం భీమ్ మరణం చరిత్ర

**ఆదివాసీలకు హక్కులు సాధించిన మన్నెం పులి : కవిత**

**ప్రతి గూడేనికి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్**

**ఆదివాసీ సంస్కృతిని బతికించడం ప్రభుత్వాల బాధ్యత**



హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మన్నెం పులి, ఆదివాసీ బొబ్బిలి కొమురం భీమ్ అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదివాసీ యోధుడు కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా కల్వకుంట్ల కవిత ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ జాతి కోసం ఎలా పోరాటం చేయాలో దేశం మొత్తం తరతరాలు చెప్పుకునేలా గొప్ప పోరాటం చేసిన బిడ్డ కొమురం భీమ్ అని హర్షం వ్యక్తం చేశారు. కొంత మంది జననం చరిత్ర అయితే కొంతమంది మరణం చరిత్ర అవుతుందని కొనియాడారు. కొమురం భీమ్ తన మరణంతో ఆదివాసీలకు ఎన్నో హక్కులను పర్మినెంట్ గా సాధించి పెట్టారని అన్నారు. 'మావా నాటే మావా రాజ్' అంటే మా గూడెంలో మా రాజ్యమే ఉండాలన్న నినాదం ఆయన తీసుకొచ్చారని తెలిపారు. జల్, జంగల్, జమీన్ అనగా నీరు, అడవి, భూమి మీద ఆదివాసీలకే హక్కు ఉండాలన్న అంశాలతో ఆయన పోరాటం చేశారని వివరించారు. నిజాం ప్రభుత్వం తలలు వంచి ప్రజా సమస్యలపై దర్బార్ నిర్వహించే వారని గుర్తుకుచేశారు. ఇప్పటికి భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీలు దర్బార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత వారికి ఇచ్చేటువంటి గౌరవం ఇచ్చామని అన్నారు. జోడేఘాట్‌లో కొమురం భీమ్ స్మృతి వనం కట్టినట్లు తెలిపారు. ప్రతి నవంబర్ నెలలో గుస్సాడి ఉత్సవాలు మొదలు అవుతాయని, ఈ సందర్భంగా గతంలో ప్రతి గూడేనికి రూ.25 వేలు నిధులు ఇచ్చేవారని గుర్తుకు చేశారు. ప్రతి గూడేనికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతిని ముందుకు తీసుకుపోతాయని, కాబట్టి సంస్కృతి బతికించడం ప్రభుత్వాల బాధ్యత అని కవిత తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కీలక నేతలతో కీలక సమావేశం

**స్థానిక సంస్థలో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చ**



హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో స్థానిక సంస్థలో బీసీ రిజర్వేషన్ల అంశంపై కీలక నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. నేడు తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు విచారణ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం, వినిపించాల్సిన వాదనలపై చర్చలు జరిపారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు, వివరాలను షేర్ చేశారు.

# మంత్రి పొన్నం వ్యాఖ్యల దుమారం

హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అడ్లూరితో పాటు దళిత నేతలు, ఎమ్మెల్యేలు అందరూ మంత్రి పొన్నం ప్రభాకర్ సారీ చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు నేను ఎలాంటి తప్పుడు మాటలు మాట్లాడలేదు. నా వ్యాఖ్యలను వక్రీకరించారని పొన్నం ప్రభాకర్ వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌తో దళిత ఎమ్మెల్యేలు భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను దళిత ఎమ్మెల్యేలు కలిశారు. కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల శామ్యూల్, లక్ష్మీకాంత్, కాలే యాదయ్యలు భేటీ అయ్యారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి జరిగిన అవమానంపై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో చర్చించారు. ఇప్పటికే మంత్రి పొన్నం, అడ్లూరి లక్ష్మణ్ ఇద్దరితో మాట్లాడినానని సమస్య కూడా సాల్వ్ అయిందని మహేష్ కుమార్ గౌడ్ వారితో చెప్పారు. నేడు మరోసారి ఇద్దరు మంత్రులను పిలిచి మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

# యూపీఐ చెల్లింపుల్లో పెను మార్పు

మొదటి పేజీ తరువాయి

పిన్ నంబర్ అవసరం లేకుండానే చెల్లింపులు చేసే సదుపాయం ప్రారంభించనున్నట్టు వెల్లడించింది. పిన్ నంబర్‌కు బదులుగా ఫేస్ రికగ్నిషన్, ఫింగర్ ప్రింట్ ద్వారా లావాదేవీలు చేసుకోవచ్చు. గతంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) యూపీఐ చెల్లింపుల కోసం పిన్ నంబర్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలని సూచించింది. ప్రస్తుతం 4 లేదా 6 నంబర్ల పిన్ నంబర్‌ను ఎంటర్ చేయడం ద్వారా లావాదేవీలు, చెల్లింపులు జరుపుతున్నాం. దీనికి తోడు కొత్తగా బయోమెట్రిక్ వివరాలను ఉపయోగించి చెల్లింపులు చేసే సదుపాయం తీసుకురావాలని ఎన్‌పీసీఐ భావించింది. దీనికోసం యూఐడీఏఐ డేటాలోని ఆధార్ బయోమెట్రిక్ వివరాలను ఉపయోగించే అవకాశం ఉంది. బుధవారం ముంబైలో జరిగే గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ఈ కొత్త బయోమెట్రిక్ ఫీచర్‌ను ప్రారంభించాలని ఎన్‌పీసీఐ భావిస్తోంది.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

- సీసీఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి. రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# ప్రజల్లోకి వెళ్లడం తప్ప.. మరో మార్గం లేదు

- ఆయుధాలు వీడుదాం.. క్యాడర్‌ను కాపాడుకుందాం
- మావోయిస్టు నేత మల్లోజుల మరో సంచలన లేఖ



**హైదరాబాద్, అక్టోబర్7 :** ఆయుధాలు వీడి క్యాడర్‌ను కాపాడుకుందామని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనూ అలియాస్ అభయ్ పిలుపునిచ్చారు. ఆయుధాలు వీడాలనేది పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు బతికుండగా తీసుకున్న నిర్ణయమేనని చెప్పారు. ఇటీవల తనకు వ్యతిరేకంగా జగన్ ఇచ్చిన ప్రకటనకు కౌంటర్‌గా 22 పేజీలతో కూడిన మరో లేఖను మల్లోజుల సోమవారం రిలీజ్ చేశారు. మావోయిస్ట్ పార్టీ ఇప్పటి వరకు కొనసాగించిన పంథా పూర్తిగా తప్పిదమని.. అనవసర త్యాగాలు వద్దని లేఖలో పేర్కొన్నారు.

## జగన్ కౌంటర్‌కు.. మల్లోజుల రీ కౌంటర్..

మావోయిస్టులు ఆయుధాలు అప్పగించి సాయుధ పోరాటాన్ని వీడాలని, దీనిపై పార్టీ సభ్యులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ మీడియాకు బహిరంగ లేఖ రిలీజ్ చేశారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కొద్ది రోజులకే పార్టీ తరఫున అధికార ప్రతినిధి జగన్‌లేఖ నుంచి రిలీజైంది. ఆయుధాలు వీడాలనే అంశం అభయ్ వ్యక్తిగతమని.. ఇది పార్టీ నిర్ణయం కాదని అందులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న ఆయుధాలను అప్పగించాలని, లేకుంటే పీపుల్స్ గెరిల్లా స్వాధీనం చేసుకుంటుందని అందులో హెచ్చరించారు. దీంతో మావోయిస్టు పార్టీలో అంతర్యుద్ధం మొదలైందన్న భావన ప్రజల్లోకి వెళ్లింది. మళ్లీ ఇప్పుడు జగన్‌కు కౌంటర్ ఇస్తూ మల్లోజుల మరో లేఖ రిలీజ్‌చేశారు.

## పార్టీ పంథానే తప్పు అంటున్న మల్లోజుల

మల్లోజుల రాసిన 22 పేజీల లేఖలో సాయుధ పోరాట విరమణపై స్పష్టత ఇచ్చారు. మావోయిస్టు పార్టీ పంథానే తప్పు అని అందులో పేర్కొన్నారు. పార్టీ చేసిన కొన్ని తప్పుల వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తున్నదని, ఉద్యమం ఓటమి పాలు కాకుండా కాపాడలేకపోయామని క్షమాపణలు చెప్పారు. పార్టీ క్యాడర్‌ను కాపాడుకొని అనవసర త్యాగాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని చెప్పారు. తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం అంటే టీకా లాంటిదని సూచించారు. వర్తమాన ఫాసిస్టు పరిస్థితుల్లో మన లక్ష్యాన్ని నెరవేర్చలేమని అందులో మల్లోజుల పేర్కొన్నారు. ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఉద్యమంలో ఉన్నవారికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో అద్భుతాలు సృష్టిస్తామనుకోవడం సరికాదన్నారు. 'ఇన్నాళ్లు ఆ అద్భుతాలు ఎందుకు సృష్టించలేకపోయాం? అసలు మనం ఎక్కడ గాడి తప్పాం.. ఆయుధాలు వీడొద్దంటున్న వాళ్లు చెప్పాలి. అద్భుతాలు చేయడం ఇక ఎవరివల్లా కాని పని. ఆ పనే మన పార్టీ చేయగలిగి ఉంటే.. ఇవాళ ఈ పరిస్థితి వచ్చేదే కాదు. ఇప్పుడు మనలో సానుకూల మార్పు రావాలి. క్యాడర్‌ను రక్షించుకోవాలి. అనవసర త్యాగాలు వద్దు. నూతన పద్ధతిలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అని లేఖలో మల్లోజుల పేర్కొన్నారు.

## మల్లోజుల లొంగుబాటుపై జరుగుతున్న చర్చ

మల్లోజుల లేఖను బట్టి ఆయన త్వరలోనే పోలీసులకు లొంగిపోతారనే చర్చ జరుగుతున్నది. మావోయిస్టు పార్టీని వచ్చే ఏడాది మార్చి 31లోపు తుదముట్టిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించడం.. ఈ మేరకు కేంద్ర బలగాలు మావోయిస్టులను వెంటాడి ఎన్‌కౌంటర్లు చేస్తుండడం.. చాలా మంది పెద్దస్థాయిలో ఉన్న వాళ్లు కూడా ఎన్ కౌంటర్ లో చనిపోతుండడం వంటి పరిణామాలను ఆయన లేఖలో ప్రస్తావించారు. సాయుధ పోరాట విరమణపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మల్లోజుల వేణుగోపాల్ త్వరలోనే లొంగిపోయే అవకాశాలున్నాయన్న చర్చకు బలం చేకూరుతున్నది.

# పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

**12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు**




**హైదరాబాద్, అక్టోబర్ 7:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరపున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.



# అప్పు తీసుకుని ఎగ్గొట్టిన వ్యాపారి

**ఇంటిపై దాడిచేసి తగులబెట్టిన బాధితులు**

**నల్గొండ, అక్టోబరు 7:** జనానికి మాయమాటలు చెప్పి అందరి దగ్గరా రూ. 10 కోట్లకు పైగా ఎగ్గొట్టిన సదరు ఘరానా చీటర్ ఇంటిపై బాధితుల దాడి చేశారు. ప్రజల సొమ్ములతో సుందరంగా కట్టుకున్న భవంతిని దగ్ధం చేసేందుకు ఉపక్రమించారు. ఇంటికి నిప్పంటించారు. నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటి తండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రజలకి వడ్డీల ఆశ చూపి 10 కోట్లకు పైగా దోచేసి, తీరా తిరిగి సొమ్ములివ్వమంటే, వాటిని ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారి ఇంటిపై బాధితులు కక్ష కొద్దీ రెచ్చిపోయారు. ఇంటి అద్దాలు పగులగొట్టి, ఫర్నీచర్ ధ్వంసం చేసి తగలబెట్టారు. కోర్టుకు పోయి ఐపీ పెట్టి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బాలాజీ ఇంటికి ఉదయం పెద్ద ఎత్తున బాధితులు తరలి వచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు.

## అవసరమైన దానికంటే ఎక్కువ విటమిన్లు తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి..

గత మూడు, నాలుగు సంవత్సరాలుగా, విటమిన్లు లేదా సప్లిమెంట్లను తీసుకోవడం ఒక ట్రెండ్‌గా మారింది. కొంతమంది వాటిని తీసుకోవడం వల్ల శరీరం ఫిట్‌గా ఉంటుందని, బలహీనతను నివారిస్తుందని భావిస్తారు. అయితే, శరీరంలో విటమిన్ లోపం ఉన్నప్పుడే డాక్టర్ సూచించిన విటమిన్ తీసుకోవడం ముఖ్యం. చాలా మంది విటమిన్లను ఎక్కువ కాలం పాటు స్వయంగా తీసుకుంటూనే ఉంటారు. అయితే, అదనపు విటమిన్లు శరీరానికి కూడా హాని కలిగిస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీ శరీరంలో ఇప్పటికే తగినంత విటమిన్లు ఉండి , మీరు సప్లిమెంట్లు తీసుకుంటూ ఉంటే, అది కాలేయం, మూత్రపిండాలు, గుండె, నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఏదైనా విటమిన్ అధిక మోతాదులో తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ రకాలుగా హాని కలుగుతుంది. ఉదాహరణకు, విటమిన్ ఎ అధికంగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతింటుంది. ఎముకలు బలహీనపడతాయి. విటమిన్ డి అధికంగా తీసుకోవడం వల్ల కాల్షియం పేరుకుపోతుంది, మూత్ర పిండాల్లో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ బి6 అధిక మోతాదులో తీసుకోవడం వల్ల నరాల దెబ్బతినడం, జలదరింపు కలుగుతుంది. విటమిన్ అధిక మోతాదు కడుపు సమ స్యలు, జీర్ణవ్యవస్థ సమస్యలకు కూడా కారణమవుతుంది. విటమిన్లు అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి కలిగే హానిని వైద్యపరంగా విటమిన్ టాక్సిసిటీ అంటారు. కొన్ని సందర్భాల్లో, ఇది ప్రమాదకరం కూడా కావచ్చు. అందువల్ల, సూచించిన మోతాదులో మాత్రమే విటమిన్లు తీసుకోవడం ముఖ్యం. అలాగే, రక్త పరీక్ష చేయించుకోకుండా విటమిన్లు తీసుకోకుండా జాగ్రత్త వహించండి. సప్లిమెంట్లకు బదులుగా, పండ్లు, కూరగాయలు, పాలు, పప్పుధాన్యా లు, గింజలు వంటి సమతుల్య ఆహారం నుండి విటమిన్లు పొందండి.

## దానిమ్మ లేదా బీట్‌రూట్..

### ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది?




దానిమ్మ, బీట్‌రూట్ రెండూ ఆరోగ్యానికి చాలా మంచివి. కొందరు బీట్‌రూట్ ఇష్టపడితే, మరికొందరు దానిమ్మను ఇష్టపడతారు. అయితే, ఈ రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో నిపుణుడి నుండి తెలుసుకుందాం..

**దానిమ్మ**

దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, జీర్ణక్రియను సరిచేయడం, రోగనిరోధక శక్తిని పెంచడం, క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడటం, చర్మాన్ని కాపాడటం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**బీట్ రూట్**

బీట్‌రూట్ అనేది ఒక దుంప జాతికి చెందిన కూరగాయ, ఇది చూడటానికి ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటుంది. దీనిని పచ్చిగా, ఉడికించి, లేదా వేయించి తినవచ్చు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. బీట్‌రూట్‌తో జ్యూస్‌లు, సలాడ్‌లు, ఇతర వంటకాలను తయారు చేస్తారు.

**ఏది మంచిది?**

రక్తహీనతను నివారించడానికి, హిమోగ్లోబిన్‌ను పెంచడానికి దానిమ్మ, బీట్‌రూట్ రెండూ మంచివే. బీట్‌రూట్‌లో ఇనుము, ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి, ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. దానిమ్మలో కూడా ఇనుము, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి హిమోగ్లోబిన్‌ను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తహీనత ఉన్నవారు ఈ రెండింటినీ కలిపి రసం చేసుకుని తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, ఈ రెండింటిలో ఇనుము పరిమాణం మారవచ్చు. ఉదాహరణకు, 1 మీడియం సైజు బీట్‌రూట్‌లో దాదాపు 0.8 మి.లీ ఇనుము ఉంటుంది. దానిమ్మ విషయంలో, 1 మీడియం సైజు దానిమ్మలో 0.3 మి.లీ ఇనుము ఉంటుంది. కాబట్టి, మీరు మీ రక్తాన్ని పెంచుకోవాలనుకుంటే, బీట్‌రూట్ మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

# లవంగాలను పాలలో వేసి బాగా మరిగించి రోజూ రాత్రి పూట తాగండి..

### ఎన్నో లాభాలు కలుగుతాయి..!



లవంగాలను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. వీటిని ఎక్కువగా మసాలా వంటల్లో వేస్తుంటారు. నాన్ వెజ్ వంటకాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. లవంగాలు ఘాటుగా ఉంటాయి కనుక కూరలు కారంగా ఉండాలని కోరుకునే వారు లవంగాలను ఎక్కువగా వాడుతుంటారు. అయితే లవంగాలను నేరుగా కూడా తింటుంటారు. లవంగాలను నోట్లో వేసుకుని నమిలితే అనేక లాభాలు కలుగుతాయి. కానీ ఘాటుగా ఉంటాయి కనుక కొందరు నేరుగా తినలేకపోతుంటారు. అలాంటి వారు లవంగాలను పాలలో వేసి మరిగించి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా కూడా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో ఎంతోకాలంగా ఈ మిశ్రమాన్ని ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే పాలలో లవంగాలను వేసి మరిగించి తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.

**సీజనల్ వ్యాధులకు చెక్..**

పాలలో లవంగాలను వేసి మరిగించి తాగితే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం మన శరీరానికి అందుతుంది. ఇది యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల లవంగాలు, పాల మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. లవంగాలు మన శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తాయి. అందువల్ల ఈ పాలను తాగితే రాత్రిపూట శరీరం వెచ్చగా ఉంటుంది. చల్లని వాతావరణంలో మేలు జరుగుతుంది. అలాగే గొంతు సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా దగ్గు, గొంతు నొప్పి, గొంతులో గరగర, మంట వంటి సమస్యలు తగ్గుతాయి. బ్రాంకైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల వాపులు తగ్గి ఆరోగ్యంగా ఉంటాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

లవంగాలు, పాల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు ఉన్నవారికి మేలు జరుగుతుంది. లవంగాల పాలను తాగడం వల్ల నిద్రలేమి తగ్గుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

**లివర్ ఆరోగ్యానికి..**

లవంగాల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి అనేక అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. లవంగాల పాలను తాగడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల లివర్ వాపులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటుంది. లివర్ కణాలు రక్షించబడతాయి. లవంగాల పాలను రాత్రి పూట నిద్రకు ముందు తాగితే మేలు జరుగుతుంది. అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత కూడా ఈ పాలను తాగవచ్చు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పొట్టలో తరచూ అసౌకర్యం ఏర్పడే వారు, అలర్జీలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ ఈ పాలను సేవిస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# కోడిగుడ్లలో ఉండే పసుపు పచ్చని సొనను తినాలా.. వద్దా..?



నాన్ వెజ్ తినే అందరికీ కోడిగుడ్లు అంటే ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఆమాటకొస్తే కొందరు వెజిటేరియన్లు కూడా కేవలం గుడ్లను తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే కోడిగుడ్లలో ఉండే పచ్చని సొనను తినేందుకు మాత్రం చాలా మంది వెనుకడుగు వేస్తుంటారు. పచ్చని సొనలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుందని, దీన్ని తింటే అనారోగ్య సమస్యలు వస్తాయని చాలా మంది జంకుతుంటారు. కనుకనే కోడిగుడ్లను తినేటప్పుడు పచ్చసొన వేరు చేసి తింటారు. అయితే పోషకాహార నిపుణులు, పరిశోధకులు చెబుతున్న ప్రకారం కోడిగుడ్డు పచ్చనిసొన పట్ల చాలా మందికి ఉన్న నమ్మకాలు కేవలం అపోహలేనని అంటున్నారు. కోడిగుడ్డు పచ్చ సొనను నిర్భయంగా తినవచ్చని, ఇందులో భయపడాల్సిన పని లేదని చెబుతున్నారు.

**ఆరోగ్యవంతులు అయితే..**

కోడిగుడ్డు పచ్చనిసొన ఆరోగ్యకరమే అయినప్పటికీ కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని తినకూడదని వైద్యులు అంటున్నారు. గుండె జబ్బులు ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు, అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చ సొనకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతంగా ఉన్నవ్యక్తులు రోజుకు 2 కోడిగుడ్లను పచ్చ సొనతో సహా తినవచ్చు. ఇతర వ్యక్తులు రోజుకు ఒక కోడిగుడ్డును మాత్రమే పచ్చసొనతో సహా తినవచ్చు. అంతకు మించి తినకూడదు. కోడిగుడ్డు పచ్చ సొనను చాలా మంది తినకుండా విడిచిపెడుతుంటారు. కానీ అలా వదిలేస్తే చాలా పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కేవలం తెల్ల సొనలో మాత్రమే కాదు, పచ్చసొనలో కూడా ఉంటాయి.

**అనేక పోషకాలు..**

ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తింటే దాని పచ్చ సొన బరువు సుమారుగా 17 గ్రాముల వరకు ఉంటుంది. దీని ద్వారా మనకు 55 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 2.7 గ్రాములు, కొవ్వులు 4.5 గ్రాములు, కొలెస్ట్రాల్ 184 మిల్లీగ్రాములు ఉంటుంది. ఒక వ్యక్తికి రోజుకు 300 మిల్లీగ్రాముల వరకు కొలెస్ట్రాల్ అవసరం అవుతుంది. కనుక ఒక కోడిగుడ్డును పచ్చని సొనతో సహా కలిపి పూర్తిగా తినవచ్చు. పచ్చసొనను విడిచిపెట్టాల్సిన పనిలేదు. ఇక ఇందులో అనేక విటమిన్లు కూడా ఉంటాయి. విటమిన్లు డి, బి12, ఎ, ఇ, కెలతోపాటు ఐరన్, సెలీనియం, ఫాస్ఫరస్, కోలిన్ లు సమృద్ధిగా ఉంటాయి. పచ్చసొనను తినకపోతే ఈ పోషకాలను కోల్పోతారు. కనుక పచ్చ సొనను కచ్చితంగా తినాల్సి ఉంటుంది.

**ఎన్నో లాభాలను అందించే పచ్చ సొన..**

కోడిగుడ్డులో ఉండే పచ్చ సొనను తినడం వల్ల కోలిన్ అధికంగా లభించి మెదడు పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా చిన్నారుల మెదడు వికసిస్తుంది. వారు చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. కోడిగుడ్డు పచ్చ సొనలో లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. పచ్చ సొనలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కోడిగుడ్డు పచ్చసొనలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వుల వల్ల ఆ సొనలోని విటమిన్లు ఎ, డి, ఇ, కె లను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం ఉండదు. ఈ సొనను తింటే ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ కోడిగుడ్డులోని పచ్చసొనను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఆయుర్వేదంలో ఊబకాయానికి చికిత్స ఉందా?



భారతదేశంలో ఊబకాయంతో బాధపడే వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. వేయించిన ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ జీవితంలో భాగమవుతున్న విధానం ప్రమాదకరంగా మారింది. వీటితో పాటు, తక్కువ శారీరక శ్రమ, ఒత్తిడి కూడా ఊబకాయానికి ప్రధాన కారణాలు. ఊబకాయం మన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు వంటి అనేక తీవ్రమైన సమస్యలకు కూడా దారితీస్తుంది . ఊబకాయాన్ని తగ్గించడానికి, చాలా మందికి వ్యాయామం చేయడానికి సమయం దొరకడం లేదు. అటువంటి పరిస్థితిలో, ప్రజలు ఇప్పుడు సహజమైన, దుష్ప్రభావాలు లేని ఆయుర్వేదం చికిత్సల వైపు చూస్తున్నారు.

ఊబకాయం తగ్గించడానికి ఆయుర్వేద నివారణలు

గుగ్గులు - ఆయుర్వేదంలో, గుగ్గులు కొవ్వును తగ్గించే మూలికగా పరిగణిస్తారు. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీర కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

గ్రీన్ టీ - గ్రీన్ టీ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. హెర్బల్ టీ తాగడం వల్ల కొవ్వు తగ్గుతుంది.

నిమ్మకాయ, తేనె నీరు: ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ, కొద్దిగా తేనె కలిపిన గోరువెచ్చని నీటిని తాగడం వల్ల జీవక్రియ సక్రియం అవుతుంది. ఈ మిశ్రమం బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

బరువు తగ్గడానికి మందులు, మూలికలు మాత్రమే తీసుకోవడం ప్రయోజనకరం కాదని ఆయుర్వేదం చెబుతోంది. వీటితో పాటు, దినచర్యలో మార్పులు, ఆహారపు మార్పులు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి.

తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినండి.

వేయించిన, తీపి ఆహారాలను తగ్గించండి.

సమయానికి తినండి, రాత్రి ఆలస్యంగా తినకండి.

వ్యాయామం చేయండి, యోగా, ప్రాణాయామం అలవాటు చేసుకోండి.

సూర్య నమస్కారం వంటి యోగా బరువును తగ్గిస్తుంది.

ఊబకాయం రాత్రికి రాత్రే నయం అయ్యే వ్యాధి కాదని నిపుణులు అంటున్నారు. ఊబకాయం నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్నట్లే, అది కూడా నెమ్మదిగా తగ్గుతుంది. ఆయుర్వేద మందులు, నివారణలు శరీరాన్ని అంతర్గతంగా సమతుల్యం చేస్తాయి. అయితే, మీరు మీ జీవనశైలిని, వ్యాయామాన్ని కూడా మెరుగుపరచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

## వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన




ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు న్డేలో అరంగేట్రం చేయవచ్చు. జూలైలో శ్రీలంక ఏతో జరిగిన మ్యాచ్‌లలో ఇటీవలి స్కోర్లు 80, 106, 62 అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చేలా చేశాయి. స్టీవ్ స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్ వంటి సీనియర్ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో 2027 న్డే ప్రపంచ కప్‌నకు ముందు ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్లాన్ పై ఫోకస్ చేసింది. దాంతో రెన్షా మిడిల్ ఆర్డర్‌లో ఉండటం చాలా కీలకంమని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావించింది. టీమిండియాతో తలపడే ఆస్ట్రేలియా జట్టుకు మిఛెల్ మార్ష్ కేప్టెన్ గా వ్యవహరించనున్నాడు. గాయాల కారణంగా గ్లెన్ మాక్స్‌వెల్, ప్యాట్ కమిన్స్ చోటు దక్కించుకోలేకపోయారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు. అతనికి మరింత విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. అతన్ని జట్టులోకి తీసుకోలేదు. కమ్మిన్స్ స్థానంలో మిచెల్ మార్ష్ కు కేప్టెన్సీ పగ్గాలు అప్పగించింది.

గ్లెన్ మాక్స్‌వెల్ కూడా గాయం నుంచి కోలుకోలేదు. రిస్ట్ ఫ్రాక్చర్ కు అతను ట్రీట్మెంట్ తీసుకుంటోన్నాడు. దీంతో భారత్ తో జరగబోయే వన్డే, టీ20 జట్ల నుండి అతన్ని తప్పించారు. బిగ్ బాష్ లీగ్ నాటికి మ్యాక్స్ వెల్ కోలుకునే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై వేటు పడింది. పేలవ ఫామ్ కారణంగా జట్టులో చోటు కోల్పోయాడు.

**ఇండియాతో వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు**

ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానోలీ, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), బెన్ డ్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ రెన్షా, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

టీ20లు (మొదటి 2 మ్యాచ్‌లు): మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్షుయిస్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా.

**ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టు**

భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్.

**భారత టీ20 జట్టు:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివం దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు సామ్సన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రింకు సింగ్,హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా?



గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు. శుభ్‌మన్ గిల్‌కి వన్డే, టెస్టు కెప్టెన్సీలను అప్పగించింది. ఇది భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి 20 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తోంది. 2007లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రెగ్ ఛాపెల్, సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించి, రాహుల్ ద్రావిడ్‌కి కెప్టెన్సీ అప్పగించాడు.

ఈ మార్పు, టీమిండియాపై తీవ్రంగా ప్రభావం చూపించింది. ఆరంభంలో వరుస విజయాలు అందుకున్న రాహుల్ అండ్ టీమ్, 2007 వన్డే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ చేతుల్లో చిత్తుగా ఓడి, గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. 2003 వన్డే వరల్డ్ కప్‌లో గంగూలీ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన భారత జట్టు నుంచి ఇలాంటి పర్ఫామెన్స్ ఎవ్వరూ ఊహించలేదు. 2003 నుంచి 20 ఏళ్ల తర్వాత 2023లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరింది భారత జట్టు. ఈసారి కూడా ఆస్ట్రేలియా చేతుల్లోనే ఫైనల్ ఓడింది. మళ్లీ 2027లో కొత్త కెప్టెన్ కెప్టెన్సీల ఆడనుంది. ఇవన్నీ చూస్తుంటే 2007 వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకి ఎదురైన పరాభవం, 2027 రిపీట్ అవుతుందేమోనని భారత క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు .

## గంభీర్‌ను నిలదీస్తారనే సీనియర్లను తప్పించాడు

**టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ**

టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించడం తీవ్ర చర్చనీయాంశమైంది. వన్డే ప్రపంచకప్ 2027ను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని భారత సెలెక్షన్ కమిటీ వివరణ ఇచ్చినా.. అభిమానులు సంతృప్తి చెందడం లేదు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలతోనే కెప్టెన్సీ మార్పు జరిగిందని మాజీ క్రికెటర్లు, అభిమానులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. జట్టులో గంభీర్ నిర్ణయాలను ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే రోహిత్ శర్మ, అశ్విన్, విరాట్ కోహ్లీలను జట్టు నుంచి తప్పించాడని తెలిపాడు. 'సీనియర్ ఆటగాళ్లు అశ్విన్, రోహిత్, విరాట్ కోహ్లీ జట్టులో ఉంటే హెడ్ కోచ్‌గా గంభీర్ నిర్ణయాలు నచ్చకపోతే నిలదీస్తారు. ఎందుకంటే ఈ ముగ్గురు చాలా కాలం క్రికెట్ ఆడారు. హెడ్ కోచ్, సపోర్ట్ స్టాఫ్ కంటే ఎక్కువ జట్టులో సెట్ అయ్యారు. గంభీర్ విషయంలో ఏదైనా పాయింట్ నచ్చకపోతే నిర్మోహమాటంగా అడుగుతారు. అందుకే ఈ ముగ్గురు జట్టులో లేకుండా గంభీర్ చూసుకున్నాడు. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చాల వివాదాలు తలెత్తుతాయని భావించాను. ప్రస్తుతం జరుగుతున్న చాలా విషయాలు భారత క్రికెట్‌కు మంచివి కావు. ఆయన హెడ్ కోచ్‌గా వచ్చిన తర్వాతే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్, విరాట్‌లు అదే పని చేశారు. ఏ మాత్రం ఊహించని ఆటగాళ్లు జట్టులోకి రావడం, తుది జట్టులో ఆడించడం వంటి విషయాలు కూడా జరిగాయి. ఇవన్నీ గంభీర్ స్థిరంగా లేడనే విషయాన్ని సూచిస్తున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు ఎంతో చేశారు. కఠిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టును నిలబెట్టారు. భారత జట్టును కొత్త శిఖరాలకు చేర్చారు. జట్టు కోసం తమ సర్వస్వం ధారపోసారు. అలాంటి ఆటగాళ్లు తమ ప్రతిష్టకు భంగం కలుగుతోందని భావించే గౌరవంగా జట్టు నుంచి తప్పుకున్నారు. నాకు తెలిసి వారికి ఇంకొంత కాలం క్రికెట్ ఆడాలని ఉంది. వైట్‌బాల్ క్రికెట్‌లో ఈ ఇద్దరు గొప్పగా రాణించారు. వారి గణంకాలు చూస్తేనే ఈ విషయం అర్థమవుతుంది. అయితే వన్డే ప్రపంచకప్ 2027



ప్రణాళికల నుంచి గౌతమ్ గంభీర్ ఈ ఇద్దర్నీ తప్పిస్తాడని అనుకుంటున్నా. ఒకవేళ ఇలా చేస్తే మాత్రం అత్యంత చెత్త నిర్ణయంగా ఇది మిగిలిపోతుంది.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.



# రోహిత్ శర్మకు అన్యాయమే..!?

## మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ, ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఒక వివాదాస్పదమైన నిర్ణయం తీసుకుంది. రోహిత్ శర్మ నుంచి వన్డే కెప్టెన్సీని తప్పించి, యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్?కు కొత్త వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియాతో జరగబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్, విరాట్ కోహ్లీ ఆడనున్నారు.. అయితే వారు ఈ సిరీస్‌లో గిల్ కెప్టెన్సీలో ఆడాల్సి ఉంటుంది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భారత క్రికెట్ దిగ్గజం మహ్మద్ కైఫ్ ఈ విషయంపై బీసీసీఐ నిర్ణయాన్ని తప్పుబట్టారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు కెప్టెన్సీని బలవంతంగా ఇచ్చారని, ఈ బాధ్యతను స్వీకరించమని అతనిపై ఒత్తిడి తీసుకొచ్చారని కైఫ్ అభిప్రాయపడ్డారు. ఇంత తక్కువ వయస్సులో గిల్‌కు ఈ భారీ బాధ్యత అప్పగించడం వల్ల, అతని వ్యక్తిగత ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కైఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడంపై టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతాడా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదని అగార్కర్ అన్నారు. పైగా, టీమిండియా వచ్చే రెండేళ్లలో తక్కువ వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ సమయానికి ముందు జట్టుకు తగినన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉండదు. అందుకే, శుభ్‌మన్ గిల్ ఈ లోపు కెప్టెన్సీ నిర్ణయాలు తీసుకునేందుకు పూర్తిగా సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే అతనికి సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు అగార్కర్ తెలిపారు. రోహిత్ శర్మ నాయకత్వంలోనే భారత జట్టు 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకుంది. దురదృష్టవశాత్తు ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయినప్పటికీ, రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా 2024 టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ వెంటనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను కూడా కైవసం చేసుకుంది. ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# రిషభ్ పంత్ రీఎంట్రీ!

టీమ్?ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు ఢిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ ఢిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్?లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్?లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్?గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్?ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో ఢిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్?తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్?లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్




ఫిట్ నెస్ సాధించి ఢిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్?గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని ఢిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. టెస్టుల్లో భారత వైస్-కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్?లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి. అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ నుంచి ఇంకా ఫిట్?నెస్ సర్టిఫికేట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు. కాగా, విండీస్?తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు. చాలా మంది అతన్ని స్పెషలిస్ట్ బ్యాటర్ గా ఆడించాలని కోరుతున్నారు.

# కింగ్ సెంచరీలో కీర్తి సురేష్!

కింగ్ నాగార్జున 100వ చిత్రం రా. కార్తిక్ దర్శకత్వంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే. యాక్షన్ ప్రధానంగా సాగే చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. నాగార్జున వందవ సినిమా కావడంతో బయట నిర్మాణ సంస్థలు వేటికి అవకాశం ఇవ్వకుండా తానే స్వయంగా నిర్మించాలని నాగార్జున ముందే డిసైడ్ అయ్యారు. అనుకు న్నట్లే ప్రాజెక్ట్ గ్రాండ్ గా ప్రారంభమైంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఫైనల్ కాలేదు. సాధారణంగా లాంచింగ్ రోజునే హీరోయిన్ కూడా ఈవెంట్ లో పాల్గొని దేవుడి పటాల ముందు కొబ్బరి కాయ కొడతారు. కానీ నాయిక ఎంపిక ఫైనల్ కాకపోవడంతో కార్యక్రమంలో గ్లామర్ కనిపించలేదు. మరి హీరోయిన్ ఛాన్స్ ఎవరికి ఇస్తున్నారు? అంటే మలయాళ బ్యూటీ కీర్తి సురేష్ పేరు తెరపైకి వచ్చింది. మేకర్స్ ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారుట. హీరోయిన్ ఎంపిక విషయంలో నాగ్ ఇన్వాల్వ్ అయినట్లు చెబుతున్నారు. ఆయన ఆదేశాలతో పాటు పాత్రకు కూడా పర్ఫెక్ట్ గా సూటువుతుందని కార్తీక్ భావించడంతో కీర్తికి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. నాగ్ సరసన పర్ఫెక్ట్ జోడీ అవుతుంది. అమ్మడు వయసు ఇప్పటికే 33 సంవత్సరాలు. సీనియర్ హీరోలతో పని చేసిన అనుభవం ఉంది. భోళాశంకర్- లో చిరంజీవికి సోదరి పాత్రలో నటించింది. రవితేజ , నాని, మహేష్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్లకు హీరోయిన్ గా నటించింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేసింది. ఈ నేపథ్యంలో నాగ్ సరసన అన్ని రకాలుగా పక్కాగా సూటవుతుంది. నాగార్జునతో తెరను పంచుకోవడం కొత్త కాదు. గతంలో నాగార్జున హీరోగా నటించిన -మన్మథుడు 2- లో గెస్ట్ అప్పిరియన్స్ ఇచ్చింది. అప్పుడు ఆ ఛాన్స్ కూడా తీసుకుంది నాగార్జునే. ఇప్పుడదే భామను తనకు జోడీగా ఎంపిక వైపు వెళ్లడం విశేషం. కీర్తి ఎంట్రీకి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కీర్తి సురేష్ నటిగా బిజీగా ఉంది. పలు తెలుగు, హిందీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. తమిళ్‌లో -లరివాల్వర్ రీటా- అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రంలో కూడా నటిస్తోంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ చేస్తోంది. ఇందులో ఓ బోల్డ్ పాత్రలో కనిపించనుంది. పెళ్లికి ముందుకంటే పెళ్లైన తర్వాత అవకాశాలు పెరిగాయి అన్న విషయాన్ని ఈ అమ్మడు కూడా ప్రూవ్ చేస్తోంది. నాగ్ తో సక్సెస్ అందుకుంటే గనుక సీనియర్ హీరోలందరికీ పర్ఫెక్ట్ ఛాయిస్ అవుతుంది.





# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.







# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతరు తేజశ్విని

టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు. ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు. కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్వని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహా నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కెమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# నేషనల్ క్రష్ మొదటి టార్గెట్ అవుతుందే..?

కొన్నిసార్లు టైం బాగా లేకపోతే ఎలాంటి సంబంధం లేకపోయినా కొందరిని టార్గెట్ చేసినట్టు అవుతుంది. అంతా బాగుంటే ఏమి ఉండదు కానీ ఏదైనా తేడా వస్తేనే ఇలాంటివి జరుగుతుంటాయి. మొన్నటిదాకా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అదరగొడుతూ వచ్చి.. నేషనల్ క్రష్ గా ఆడియన్స్ చేత సూపర్ అనిపించుకున్న రష్మిక ఇప్పుడు తనకు ఏమాత్రం సంబంధం లేని విషయాలకు మొదటి టార్గెట్ అవుతుంది. కొన్నిసార్లు మాట్లాడితే తప్పు అవుతుందనుకున్న టైం లో మరికొన్నిసార్లు సైలెంట్ గా ఉన్నా కూడా మిస్టేక్ అవుతుంది. నేషనల్ క్రష్ విషయంలో ప్రస్తుతం ఇలాంటి చర్చలే జరుగుతున్నాయి. కన్నడ నటి అయిన రష్మిక కిరిక్ పార్టీతో ఓవర్ నైట్ స్టార్ అవ్వగా ఛలోతో తెలుగు ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నుంచి ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా సూపర్ ఫామ్ కొనసాగిస్తుంది. ఐతే లేటెస్ట్ గా రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఆ సినిమా మీద రష్మిక మందన్న స్పందించకపోవడంపై కన్నడ ఆడియన్స్ హర్ట్ అవుతున్నారు. ప్రతి కన్నడ సినిమాకు రష్మిక స్పందించాల్సిన అవసరం లేదు. కానీ కిరిక్ పార్టీ డైరెక్ట్ చేసింది రిషబ్ శెట్టి కాబట్టి అతని డైరెక్షన్ తో పాటు యాక్టింగ్ చేసి అదరగొట్టిన సినిమాపై రష్మిక రెస్పాండ్ అయితే బాగుంటుందని అంటున్నారు. ఐతే దీనిపై మరో వెర్షన్ రష్మికకు సపోర్ట్ చేస్తున్న వారు ఉన్నారు. రష్మిక ఆ సినిమా చూసి ఉండకపోవచ్చు. ప్రస్తుతం ఆమె కూడా వరుస ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది. అందుకే ఒకవేళ చూసే ఛాన్స్ రాకపోవచ్చని అంటున్నారు. రష్మిక మీద ఈమధ్య కాలంలో వచ్చిన ఫస్ట్ నెగిటివిటీ ఇదే. ఐతే అంతకుముందు రిషబ్ శెట్టి కూడా రష్మిక పేరు చెప్పకుండా మాట్లాడినందుకే రష్మిక ఇప్పుడు కాంతారా 1పై స్పందించడం లేదని అంటున్నారు.

ఈ వ్యవహారాలు అన్నీ కూడా రష్మిక ఇమేజ్ ని తగ్గించలేవు కానీ అనవసరమైన ఇష్యూస్ లో ఆమెను పెడుతున్నట్టు ఉంటుంది. ఇక లేటెస్ట్ గా రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఎంగేజ్మెంట్ జరిగింది. అఫీషియల్ గా ఇద్దరు చెప్పలేదు కానీ ఈ టైంలో రష్మికపై ఇలా కొన్ని పాజిటివ్, కొన్ని నెగిటివి వార్తలు రావడం కూడా ఆమెను కచ్చితంగా అప్సెట్ చేస్తాయని చెప్పొచ్చు. మొన్నటిదాకా ఆమెను ఆకాశాన్ని ఎత్తిన నెటిజెన్లు ఇప్పుడు కాంతారా 1 విషయంపై రష్మికను కార్నర్ చేయడం మాత్రం కరెక్ట్ కాదని కొందరు అంటున్నారు. మరి ఈ ఇష్యూస్ గురించి రష్మిక ఏదైనా రెస్పాండ్ అవుతుందా అన్నది చూడాలి.





Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463